సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,10 జూన్ 2024


# అక్షర యోధుడు రామోజీరావు

**- నలజాల మధు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అక్షర యోధుడు ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీ రావు అని తెలుగు యువత మండల అధ్యక్షులు నలజాల మధు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు సంతాప సభ తెలుగు యువత మండల అధ్యక్షులు నలజాల మధు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ముందుగా రామోజీరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నలజాల మధు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ గడిచిన 50 సంవత్సరాలుగా పత్రిక రంగంలో తనదైన ముద్ర వేసుకున్న రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన అన్నారు. పత్రిక రంగంతో పాటు వస్త్ర, చిట్స్, పచ్చళ్ళు రంగాలలో తనదైన ముద్ర వేసుకున్న రామోజీరావు లేని లోటు తీర్చలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు సాయిలి బాబు, బీసీ సెల్ అధ్యక్షులు సురేష్ గౌడ్, బీసీ సెల్ కార్యదర్శి రూపా లక్ష్మి, టీడీపీ నాయకులు నరేష్ గౌడ్, మంద నరసింహారావు, దానిశెట్టి సత్యనారాయణ, ముక్క కిరణ్, పేరాల కృష్ణ, గోసుల అశోక్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, అరవింద్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.








# జెఈఈ అడ్వాన్స్‌డ్-2024లో సత్తా చాటిన 'ఆదిత్య' విద్యార్థులు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలలో ఎ.హెచ్. సత్య నిహంత్ ఆల్‌ఇండియాఓపెన్‌కేటగిరీలో 269వ ర్యాంకు మరియు జిఇఎన్-ఇడబ్ల్యుఎస్ లో 23వ ర్యాంకు, బి.రఘురామ్ సహన్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరీలో 271వ ర్యాంకు మరియు ఓబిసి-ఎన్‌సిఎల్‌లో 32వ ర్యాంకు,...వంటి జాతీయ స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు.జెఈఈ అడ్వాన్స్‌డ్-2024 లో వివిధ కేటగిరీల నుండి 23, 32, 68, 86, 122, 180 .... వంటి జాతీయస్థాయి ర్యాంకులతో ఆదిత్య అత్యుత్తమ ఫలితాలనుసాధించింది.ఛైర్మన్‌ఎన్.శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో మా పటిష్ఠమైన అకడమిక్ ప్రోగ్రామ్స్‌కి ఈ ఫలితాలు నిలువటద్దం వంటివి అన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ జాతీయస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో మేము సాధించిన ఈ ఫలితాలతో జాతీయస్థాయిలో ఆదిత్య మరొక్కసారి విజయ పతాకం ఎగురవేసిందని అన్నారు.ఈ సందర్భంగా జెఈఈ (అడ్వాన్స్‌డ్) లో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, అందుకు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. మా మీద విశ్వాసంతో చేర్పించిన తల్లిదండ్రుల ఆశలు సఫలీకృతం చేయగలిగామని, వారికి కృతజ్ఞతలు తెలిపారు.జెఈఈ-2024 ఫలితాలలో ఎ.హెచ్. సత్య నిహంత్ 23వ ర్యాంకు, బి.రఘురామ సుహాన్ 32వ ర్యాంకు, కె.కీర్తి ఐశ్వర్య 68వ ర్యాంకు, ఎ.చరణ్ ఉమేష్ 86వ ర్యాంకు, బి.ప్రభాత్ వెంకట సాయి 122వ ర్యాంకు, ఎం.విశ్వక్ 180 ర్యాంకు సాధించారు. ఆలిండియాలో అన్ని కేటగిరీల నుండి 100 లోపు 4 గురు, 500 లోపు 12 మంది, 1000 లోపు 22 మంది, 5000 లోపు 82 మంది ఆదిత్య విద్యార్థులు అత్యున్నత ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.శృతి, డైరక్టర్ ఎన్.సుగుణ, కోఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, ఐఐటి క్యాంపస్ ప్రిన్సిపాల్ జె.మొయిన, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి. రాఘవరెడ్డి, ఎస్.పి. గంగిరెడ్డి, ప్రిన్సిపాల్స్ పి.సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్.ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.

## టీడీపీ సీనియర్ నాయకులు

# దొండమూడి రాంబాబు పాదయాత్ర



**ఎటపాక,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి, ఘన విజయం సాధించింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరావేసింది. రంపచోడవరం నియోజకవర్గంలో టీడీపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎటపాక మండలం నందిగామ గ్రామం టీడీపీ సీనియర్ నాయకులు దొండమూడి రాంబాబు ఆదివారం నందిగామ గ్రామం నుంచి తెలంగాణా రాష్ట్రం భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు. అనంతరం శ్రీ సీతారామస్వామిని దర్శించుకొని, టీడీపీ అధినేత చంద్రబాబు, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శిరీష దేవి కోసం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంపచోడవరానికి మంచి రోజులు వచ్చాయని, వైసీపీ పాలనలో రంపచోడవరం ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, నియోజకవర్గం ప్రజలు మార్పు కోరుకున్నారు అని, కూటమి విజయంతో అభివృద్ధి మొదలవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బుయ్యన వంశీ, మోదుగు బాబు, ఆరవ శ్రీనివాస్, భార్గవ్ పాల్గొన్నారు.


# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఆర్ఆర్‌బి హెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలను పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కొత్తపల్లి పద్మా బుజ్జి, కౌన్సిలర్ పి.నాగేశ్వరరావుప్రారంభించారు. ఈపోటీలకుచింతూరు, రాజమండ్రి, కాకినాడ, అమలాపురం,పిఠాపురం, కిర్లంపూడి మరియు వివిధ ప్రాంతాల నుండి 150 మంది ఆర్చర్లు పాల్గొనగా 30 మందిని ఎంపిక చేసామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణ, పి. లక్ష్మణరావు తెలిపారు.ఎంపికైన వారుఈనెల 22 నుంచి 24 వరకు విజయవాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు. పోటీలు అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో... ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి కేశవరావు. పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నేత అల్లవరపు నగేష్. జనసేన నాయకులు మార్నీడి రంగబాబు. ఇమ్మిడి శెట్టి నాగేంద్ర కుమార్, ప్రసాద్ మాస్టార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు కే. పద్మనాభం, పల్లా సురేష్, సి. హెచ్ వెంకట రమణ పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా కె. చిన్నబ్బాయి. జి శివప్రసాద్, పి. కృష్ణ వ్యవహరించారు.

# భగవాన్ బిర్సా ముండా 124వ వర్ధంతి

**-ఘనంగా నివాళులర్పించిన గిరిజనులు**



**కూనవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు విప్లవ వీరుడు బిర్సా ముండా 124 వర్ధంతి ని పురస్కరించుకొని కోతులగుట్ట లో ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది. భగవాన్ బిర్సా ముండాలి భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధులు, జానపద నాయకులు. బర్సా ఆదివాసి ముండా జాతికి చెందినవారు 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార?ండ్ ఆటవిక ప్రాంతాల్లో ఆదివాసుల అస్తిత్వం, జీవన స్థితిగతుల కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటాలు చేశారు ,బ్రిటీషు కాలంలో జరిగిన లిమిలీనేరియన్ ఉద్యమానికిలి సారథ్యం వహించారు లి22 ఏళ్ల వయసు ( 1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు 25 ఏళ్ళకే ఉద్యమ నాయకుడుగా పేరుపొందారు 1900 జూన్ 9న మరణించారు...లిజాతి కోసం ఇలాంటి విప్లవ భావాలు కలిగి జాతి కోసం మరణించిన వీరులు మన జాతిలో పుట్టడం గొప్ప విషయమని ఆదివాసీ నాయకులు కొనియాడారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మన జాతి నాయకులు పోరాటాలు చేయలని పిలుపునిచ్చారు.అంతరించి పోతున్న ఆదివాసీ పండగలు, కలలు,సంస్కృతి సంప్రదాయాలు నేటి యువత కాపాడుకునే దిశగా తయారవ్వాలని ఆదివాసీ ఆస్తిత్వ పోరాటాలకై ముందుడాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా. అనిల్, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, జోడే.అర్జున్ ఏమ్.వినయ్ ప్రసాద్, ఏమ్.చంటి బాబు, ఏమ్.సతీశ్, కె.రాజు, కె.నవీన్ తదితరులు ఉన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణలో రాచూరి కృషి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ మధ్వ సభ కమిటీ అధ్యక్షులు రాచూరి రాఘవేంద్ర స్వామి సంతాప సభ ఆదివారం కందాలం నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఉత్తరాదిమఠ ప్రత్యేక అధికారి సుధా పండితులు కానుగోవి వాసుదేవాచార్ (హైదరాబాద్) మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని నివాళులర్పించారు. వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేసి సుమారు 1000 మందికి పైగా వివాహాలు జరిపించారని అన్నారు. మఠ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ వాటి విజయానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాచూరి మరణం అందరికీ తెలియని లోటుగా ఆయన ప్రస్తావించారు. సుధా పండితులు సుమంత్ ఆచార్ పాటిల్ (విజయవాడ) మాట్లాడుతూ గురువుల ఆశయాలకు అనుగుణంగా ఆలోచన చేయడమే కాక వాటి ఆచరణలో కూడా అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా కీర్తించారు. పండితులకు సముచిత ప్రాధాన్యత కల్పించడంలో అధిక శ్రద్ధ తీసుకునే వారిని అన్నారు. ఆధ్యాత్మికవేత్త డాక్టర్ యాతగిరి పరశురామ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో కాకినాడ మధ్వసభకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారని కొనియాడారు. మద్యసభ ఏర్పాటు చేసి సుమారు 150 సంవత్సరాలు గడుస్తోందని సభ తాలూకు ఆశయాలను ప్రతిబింబించడంలో రాచూరి చేపట్టిన కార్యక్రమా లు గత పుష్కరకాలంగా జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలతోపాటు గురువుల ఆరాధనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారని గుర్తు చేశారు. మాధ్వ పురోహితులు చిల్లర హనుమంతచారి మాట్లాడుతూ వెంకటాచల మహత్యం ప్రస్తావిస్తూ అందులోనే మాధవుని కథ వృత్తాంతాన్ని వివరిస్తూ భగవంతుడి అనుగ్రహంతో స్వామీకి ఉత్తమ సద్గతి పొందుతారు అన్నారు.కార్యక్రమంలో మద్వ పురోహితులు యతగిరి మద్వేష్, కమిటీ కార్యదర్శి కోపల్లె శేషగిరిరావు, లోక రాఘవేంద్రరావు, కాశీ రావు, హైదరాబాద్ వేముగంటి రాము, నీలిమ కమ్యూనికేషన్ అధినేత విజయ్, ఉదయగిరి శేషగిరిరావు, కోటి అనంతశ్వరరావు, మైలవరపు శ్రీనివాసాచార్యులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రామోజీ రావుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ అశ్రునివాళి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మీడియా దిగ్గజం.. ఈనాడు సంస్థల అధినేత.. రామోజీరావు గారి ఆకస్మిక మృతికి చింతిస్తూ... ఆదివారం సాయంత్రం స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం నందు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెరిడేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) ఆధ్వర్యంలో ఈనాడు అధినేత చెరుకూరి రామోజీ రావుకు కొత్తపేట నియోజకవర్గ పాత్రికేయులు, నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ కమిటీ సభ్యులు నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ ఒక రైతు సామాన్య కుటుంబంలో 1936లో జన్మించి, బీఎస్సీ పూర్తి చేసిన అనంతరం ఢిల్లీలో ఒక యాడ్‌ఏజెన్సీలో ఆర్టిస్టుగా చేరి జీవితాన్ని ప్రారంభించి, వివాహం అనంతరం హైదరాబాదులో స్థిరపడి మార్గదర్శి చిట్ ఫండ్స్, ఉష యాడ్స్, వసుంధర ఫెసిలిజెర్స్, ఉషా కిరణ్ మూవీస్, ఈనాడు దినపత్రిక, ఈనాడు టెలివిజన్, 3 స్టార్ హోటల్స్, రామోజీ ఫిలిం సిటీ అనేక వ్యాపార సంస్థలు నిర్వహించి లక్షలాదిమంది కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించారని అంతటి మహానుభావునికి నివాళులర్పించుకుంటున్నామన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.బంగారు రాజు, నియోజకవర్గ అధ్యక్షులు వాకాడ బాబులు, సెక్రటరీ పి.చంటి, ఉపాధ్యక్షులు డి.గనిరాజు, ట్రెజరర్ యు.సురేష్, కార్యవర్గ సభ్యులు కే.వి.వి. సత్యనారాయణ, పి.రాజు, కనికి రెడ్డి, ఎన్.గోపినాధ్ (నాని), ఎన్.శ్రీను, ఎన్.రమేష్, బి.పెద్దిరాజు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అపురూపమైనదమ్మా..ఈ జామ




**కాకినాడ, మేజర్ న్యూస్ : జామకాయ**..ప్రతి ఒక్కరూ ఇష్టపడి తినే కాయ. పండు. ఇందులో పీచు, కాల్షియం, మెగ్నీషియం తదితర పోషకాలు ఉన్నాయి. షుగర్ పేషేంట్లకు మంచి చేసే పండు. అయితే సాధారణంగా ఇందులో రెండు రకాల పండ్లు ఎక్కువగా లభిస్తాయి. ఒకటి తెల్ల జామ. రెండోది ఎర్ర జామ...అయితే తాజాగా కొత్తరకం జామ తెర పైకి వచ్చింది. పెదపూడి మండలం పుట్టకొండలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి స్వయంభువుగా వెలిసారు. దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడికి తరలివస్తారు.

ఇదే ఆలయంలో ఎవరూ విత్తనం నాటకుండా, మొక్క వేయకుండా ఓ మొక్క ఎదుగుతోంది. ఆ మొక్కకి ఇప్పుడిపుడే కాయలు వస్తున్నాయి. చెట్టు నల్లగా వుంది. కాయను చూస్తే నల్లగా ఉన్నా దానిమ్మ కాయ రూపంలో ఉంది. కాగా ఆదివారం ఆలయ ఈఓ చీమలకొండ వెంకటరమణ మూర్తి, పెదపూడి ఈఓ వడ్డాది సత్తిబాబు, ఆలయ అర్చకులు వెంకతాచార్యులు, తహశీస్వామి గోపాలకృష్ణలు ఈ కాయలు చూసారు. దానిమ్మ అనుకుని కోశారు. కాయ లోపల చూస్తే అది పూర్తిగా బీట్‌రూట్‌లా కనిపించింది. బీట్‌రూట్ అనుకున్నారు. సరే కాయ కోసాము, రుచి చూద్దామని ఆ కాయ దేవుని వద్ద పెట్టి ప్రసాదంగా వారంతా తిన్నారు. కొరికితే యాపిల్ ముక్కలా ఉందని, అద్భుతమైన రుచి ఉందని వారు వెల్లడించారు. వెంటనే ఈఓ రమణమూర్తి ఈ చెట్టు గురించి కడియం నర్సరీ రైతులతో మాట్లాడారు. అలాగే గూగుల్‌లో వెతికారు. అది ఆపురూపమైన మలేసియా జాతి జామగా తేలింది. దీని గురించి అందరికీ తెలియడంతో ఇపుడు భక్తులు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ఈ మలేసియా జామ మొక్కని చూసి వెళుతున్నారు.

# 'మోదీ' ప్రమాణ స్వీకారంతో 'ఉమ్మడి' సంబరాలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఎన్‌డిఎ కూటమిలో నరేంద్రమోదీ మూడోసారి దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం కేంద్రంలో ఎన్‌డిఎ ఉమ్మడి కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రంపచోడవరం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఈకా బుల్లికొండలుదొర మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ఒకేసారి గెలవడం విశేషమని పేర్కొన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోయే చంద్రబాబునాయుడు, రంపచోడవరం నూతన ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చోళ్ళ బొజ్జిరెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి మండల అధ్యక్షులు ముర్ల బాలురెడ్డి, పి.ఆర్.పి. శ్రీను, సురేష్, ప్రధాన కార్యదర్శులు మోహన్, సూర్యచంద్ర, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్యంపై ప్రత్యేక చర్యలు



**పెద్దాపురం, రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో జిల్లా పంచాయతీ అధికా రులు మరియు ఎంపిడిఓ ఎం.ఉషారాణి ఆదేశాల మేరకు పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి తెలిపారు. దీనిలో భాగంగా పంచాయతీలో పలు వీధులలో శానిటేషన్ పనులను ఆయన దగ్గర ఉండి పరిశీలించారు. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు, అనంరతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పంచాయతీలో శానిటేషన్‌పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. దీనికి సంబంధించి పక్కా ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రక్షిత త్రాగునీరు సరఫరాకు నిరంతరం ప్రజలకు అందేందుకు ఏర్పాట్లు చేసినట్లు సెక్రటరీ మూర్తి తెలిపారు.

# రాష్టంలో హింసాత్మాక సంఘటనలకు స్వస్తి పలకాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతా**



**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** రాష్టంలో హింసాత్మాక సంఘటనలకు స్వస్తిపలకాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతా శ్యామ్ రవిప్రకాష్ పేర్కొన్నారు. ఎన్. డి.ఎ కూటమి ప్రమాణస్వీకారం చేయకముందే విధ్వంసలకు దిగడం అంబేద్కర్ శిలాపలకన్నిధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్యఅనిఅన్నారు. మహనీయుల విగ్రహాలు సృతివనాలు శిలాపాలకలు ధ్వంసం వంటి చర్యలు మానుకోకపోతే తగిన గుణపాఠం చెప్పుతామని పేర్కొన్నారు. పేర్లు మార్పు చెయ్యాలి అనుకుంటే న్యాయబద్దంగ మార్పు చేయవచ్చని భయనక వాతావరణం సృష్టించి రాష్ట్రములో శాంతి భద్రతలకు విఘతం కలిగించడం మంచి పద్ధతి కాదని తెలిపారు. ఎన్ డి ఏ అధిష్టానం వీటిపై ద్రుష్టి పెట్టి సూపరిపాలన ప్రజలకు అందించాలని హితవు పలికారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం
10 జూన్ 2024


## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో కేఎస్ఎన్ విజయ ఢంకా



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోటకు చెందిన కేఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో విజయ డంక మోగించారు. కళాశాలకు సంబంధించిన దేరా జీవన్ కుమార్ రెడ్డి 1097 ర్యాంకు మరియు సాని పిన్ని వర్షిని సాయి విశిష్ట 5433 వ ర్యాంకు సాధించి ఐఐటీల్లో సీట్లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను బోధించిన అధ్యాపకులను సహకరించిన తల్లిదండ్రులను కళాశాల డైరెక్టర్ శ్రీను ఏవో వెంకటేశ్వరరావు అభినందించారు. సామర్లకోటకు చెందిన కేఎస్ఎన్ విద్యార్థులు ఐఐటీల్లో సీట్లు సాధించడం పట్ల కళాశాల కరస్పాండెంట్ కె.వి కుమారి విద్యార్థులను అభినందించారు.

# మొక్కు చెల్లించుకున్న జనసైనికులు

**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక విజయంపై గొల్లప్రోలు మండలం జనసైనికులు ఆదివారం చేబ్రోలు సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద 40 పొట్టేళ్లతో అమ్మవారు మొక్కు చెల్లించి వందలాదిమంది జనసైనికులు మాంసాహార విందులో పాల్గొన్నారు. గొల్లప్రోలు పట్టణం జనసేన పార్టీ నాయకులు బస్వా దుర్గాప్రసాద్, బస్వా చిట్టిబాబు, బస్వా రాజబాబు, కదారి నాయుడు, బుడంకాయల దొరబాబు, మామిడాల సూరిబాబు, జనసైనికుల ఆధ్వర్యంలో చేబ్రోలు సత్తమ్మ తల్లి ఆలయ సమీపంలో జనసేన పార్టీ, టిడిపి కార్యకర్తలు కలిసికట్టుగా మాంసాహార విందులో పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి చేబ్రోలు పరిసర ప్రాంతాలు జనసైనికులతో సందడి సందడిగా మారింది. ఆలయం చుట్టుపక్కల ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపించింది. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు మారుమ్రోగాయి.



# ప్రత్యేక వైద్య శిబిరంలో 253 మందికి వైద్య సేవలు

### - రోగులకు వారి సహాయకులకు అన్నదానం

**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో ఆదివారం ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలియజేసారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణా మిషన్ మేనేజర్ స్వామి రఘువీరనంద మహరాజ్, ఆఫీస్ ఇంఛార్జి స్వామీ వేదవిద్యానంద మహారాజ్ మెడికల్ క్యాంపులో పాల్గొని వైద్య సేవలను పరిశీలించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ గోలి వెంకట రామారావు, డాక్టర్ కస్తూరి సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీకృష్ణ పాతూరి, డాక్టర్ టి.వి.సుబ్బారావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ ఎస్.సంపత్ కుమార్, జి.యస్.ఎల్.డాక్టర్లు పాల్గొని సుమారు 253 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియజేశారు. వారిలో 75 మందికి రక్తపరీక్షలు, 11మందికి థైరాయిడ్ పరీక్షలు, 10 మందికి ఇ.సి.జి లు, 20మందికి ఎక్స్‌రే లు, 9గురికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. కాగా వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం



నిర్వహించి65మందికి కంటి పరీక్షలు నిర్వహించి, వారిలో అవసరమైన 30 మందికి కళ్లజోళ్లు, ముగ్గురికి కంటి ఆపరేషన్లు నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రికి తరలించారు. గిరిజన ప్రాంతాల్లో రామకృష్ణ మిషన్అందిస్తున్న ఉచితవైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య



శిబిరంలో మెడికల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్లు భగిరథ రాజు, ఉదయ్ కిరణ్, మంగి రెడ్డి, వి. వెంకట సూర్య చంద్రం, వెంకటలక్ష్మి రాజు, జయకుమార్, ఆదిత్య, రామనరైన్, సిబ్బంది పాల్గొన్నారు. ఈవైద్యశిబిరంలోరోగులకు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

## టిడిపి రాంపచోడవరం అభ్యర్థి విజయానికి విశేషంగా కృషి చసిన జమాల్ ఖాన్



**కూనవరం, మేజర్ న్యూస్ :** సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చింతూరు మండలంలోని నిమ్మలగూడెం ఎటపాక మండలంలోని ఎటపాక గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్య సేవలు అందించేవారు. ఎన్నికల ముందు జమాల్ ఖాన్ కి సంబంధించిన ఆసుపత్రులను వైసీపీ ప్రభుత్వం మూసివేయించింది. ఈ ఆసుపత్రులకు ఆయుష్ నుండి అనుమతులు లేవని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ఓ ఆసుపత్రులను సీల్‌చేయటం జరిగింది. దానితో మనస్థాపం చెందిన జమాల్ ఖాన్ ఒరిస్సా రాష్ట్రంలోని తన స్వగ్రామమైన నోటు గ్రామంలో వైద్య సేవలో అందిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు జరగటంతో ఆ ఎన్నికలలో టిడిపి తరఫున అనేక గ్రామాల్లో ప్రచారం చేస్తూ గిరిజన గ్రామాల్లో త్రాగునీటికి సంబంధించి చేతి పంపులు మరియు మోటర్లు సొంత నిధులు కేటాయించి కొన్ని గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు కల్పించారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులతో మమేకమై గిరిజన భాషలో ఉపన్యాసాలు ఇస్తూ చంద్రబాబుని ఎందుకు గెలిపించాలో ఈ ప్రభుత్వాన్ని ఎందుకు ఓడించాలో గిరిజనులకు హత్తుకునే విధంగా ప్రసంగించటం జమాల్ ఖాన్ ప్రసంగానికి గిరిజనులు ఫిదా అయ్యారు. గత ఎన్నికలలో వైసీపీకి భారీ మెజార్టీ వచ్చిన మండలాల సైతం టిడిపికి అనుకూలంగా తీర్పు ఇవ్వటం జరిగింది

## ఈ నెల 14న రోటరీ క్లబ్స్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం

### - పోస్టర్ ఆవిష్కరించిన రోటరీ క్లబ్ ప్రెసిడెంట్లు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జూన్ 14వ తేదీ శుక్రవారం ప్రపంచ రక్తదాల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడలో గల అన్ని రోటరీ క్లబ్స్ ఆధ్వర్యంలో కాకినాడ సూర్యకళామందిరంలో మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్లు గోపు కాశీవిశ్వనాథ్, నరహరశెట్టి రవికృష్ణ, మైలపల్లి విద్యాసాగర్లు తెలిపారు. కాకినాడ ఎస్.ఎం.ఎస్. రోటరీ హాల్లో మెగా రక్తదాన శిభిరం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్లు విద్యాసాగర్, రవికృష్ణ, కాశీవిశ్వనాథ్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రవికృష్ణ, విద్యా సాగర్, కాశీవిశ్వనాథ్ లు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన జరిగే రక్తదాన శిభిరం పెద్ద సంఖ్యలో రక్తదాతలు పాల్గొని ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి ప్రాణదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్లు దొడ్డి వీరేంద్ర, డా. అవినాష్, అజయ్, సెక్రటరీలు బాబీ, వెంకట్, చందు, నాయక్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అపర్ణాదేవి ఆలయ బాధ్యతలపై జనసేన, టిడిపి మధ్య ఆదిపత్య పోరు





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం తాటిపర్తిలో అపర్ణాదేవి ఆలయ ఆదిపత్యంపై టిడిపి, జనసేన పార్టీల మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. గత ఐదు సంవత్సరాల నుండి అపర్ణాదేవి గుడి బాధ్యతలను వైయస్సార్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఇప్పటివరకు కొనసాగింది. ఇటీవల జరిగిన పిఠాపురం అసెంబ్లీ ఎన్నికల్లో పిఠాపురం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీతపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చారిత్రక విజయం సాధించారు. అధికారం కోల్పోయిన వైయస్సార్ పార్టీ జనసేన, టిడిపి నాయకులను ఆదివారం అపర్ణాదేవి ఆలయం వద్దకు పిలిస్తే 40 మంది టిడిపి కార్యకర్తలు, వెయ్యి మంది జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయం వద్దకు చేరుకుంటే తాటిపర్తి ఉప సర్పంచ్ వాసం వెంకటేశు పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ అనుచరులకు ఆలయ బాధ్యతలు, గుడి తాళాలు అప్పగించారు. దీనిపై టిడిపి కార్యకర్తలకు, జన సైనికులకు మధ్య ఘర్షణ వాతావరణం కనిపించింది. దీనిపై జనసేన పార్టీ నాయకుడు కుంపట్ల వీర సత్యనారాయణ జనసేన కార్యకర్తలను నివారిస్తూ గుడి తాళాలు తీసుకుని బయటకు వెళ్లిపోవడంతో వివాదం మరింత ముదిరింది. ఆలయం ఎదురుగా టిడిపి కార్యకర్తలు భక్తులను లోనికి వెళ్లకుండా దారి అడ్డుగా కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై కాకినాడ డిఎస్పి, పోలీసులు సిబ్బంది రంగప్రవేశంతో వివాదం సద్దుమణిగి కాకినాడ డిఎస్పి ఆదేశాల మేరకు గుడి తాళాలు గ్రామ రెవెన్యూ అధికారికి తాళాలు అప్పగించారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన ఎం.ఎన్.ఆర్ విద్యార్థి



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** జేఈఈ అడ్వాన్స్‌- 2024 ఆదివారం విడుదలైన ఫలితాలలో అనపర్తి ఎం.ఎన్.ఆర్ ఐఐటి అండ్ నీట్ అకాడమీ విద్యార్థి కె.కీర్తన్ కుమార్ 3,837 ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి విలేకరులకు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో కూడా జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎన్.నవీన్, టి.రామ భద్రారెడ్డి, ఐఐటి అండ్ నీట్ ఇంచార్జ శివయ్య మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ఆయ కట్టు భూములలో ఉప్పునీరు

### - పట్టించుకోని అధికారులు

**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం కొమరగిరిపట్నం, తుమ్మలపల్లి ఆయకట్టు భూములు బెండ నార్త్ డ్రైన్ నుండి ఉప్పునీరు రావడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్ల రబీ పంటల సాగుకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా అధికారులను ఆదేశించారు. పంట కాలువలు, మురుగు కాలువలు రైతులకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. అయితే బెండ నార్త్ డ్రైన్ రామేశ్వరం అవుట్‌ఫాల్ స్లూయిజ్ బెండమూర్లంక ఆంజనేయస్వామి గుడి వరకు వున్న వందలాది ఆయకట్టు భూములకు ఉప్పునీరు రావడంతో రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులకు బెండ నార్త్ డ్రైన్ కొమరగిరిపట్నం వాటర్ ట్యాంక్ వద్ద ఉప్పునీరు పంట చేలలోనికి రాకుండా క్రాస్ బండ్ వెయ్యమని మూడు నెలలుగా అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ నిర్లక్ష్యం చూపించారని మండిపడుతున్నారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే రైతులందరూ రబి పంటకు నారుమళ్ళకు ఆటంకం కలుగుతుంది అని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడానికి ప్రజలు సిద్ధమవుతున్నారు.





## అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడికి ఆర్ధిక సహాయం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికుడికి అండగా నిలిచేందుకు సానా సతీష్ బాబు ఫౌండేషన్, హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ముందుకు వచ్చింది. అందులో భాగంగా కాకినాడ రేచర్లపేటకు చెందిన జనసైనికుడు భాస్కరరావు అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. విషయం రేచర్లపేట జనసేన నాయకులు హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ తలాటం హరీష్ దృష్టికి తీసువచ్చారు. తక్షణం జనసైనికుడు వైద్య ఖర్చులకు 15వేల రూపాయ ల ఆర్థిక సాయంను సానా సతీష్ బాబు ఫౌండేషన్, హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ తరపున ట్రస్ట్ ప్రతినిధి వీరబాబు భాస్కరరావు కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా రేచర్లపేట జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ తాము కోరగానే ఆర్థిక సాయం అందించిన సానా సతీష్ బాబు, తలాటం హరీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల కోడి శ్రీను, పచ్చిపాల చంద్రి, సతీష్, రవికిరణ్, జనసైనికులు పాల్గొన్నారు.

## హుస్సేన్‌పురం భారీ అన్నదానం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మదుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలో ఈనెల 5వ తేదీ నుండి అత్యంత వైభవంగా నిర్వహించారు .గ్రామానికి చెందిన పలువురు రాష్ట్రం లో వివిధ ప్రాంతాల వుండగా గ్రామ దేవతగా మదుగులమ్మ అమ్మవారిని జాతర మహోత్సవం సందర్భంగా గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులతోకలిసిఅమ్మవారిని దర్శించుకునీ మ్రొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాలు ముంగింపు పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారంభారీఅన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 10వేల మంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోటాఅప్పారావు,మార్నినాగరాజు, చల్లా కొండ,కోటా వెంకన్న,చల్లా బుజ్జి,పుప్పాల నాయుడు,పుప్పాల శ్రీను,పుప్పాల అప్పారావు,ఎవర్న సూరిబాబు,మార్నివీరాజు,మార్ని సూర్యారావు, మార్ని రాజు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూకు మంత్రి పదవి దక్కేనా..?

### -రాష్ట్రవ్యాప్తంగా అనుభవం ఉన్న వ్యక్తి నెహ్రూ
### -సీనియారిటీ పరంగా నెహ్రూకే మంత్రి పదవి

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా 52 వేల ఓట్లు మెజారిటీ తో గెలుపొందిన జ్యోతుల నెహ్రూకు మంత్రి పదవి వచ్చే అవకాశం మెండుగా కనిపిస్తుంది. జగ్గంపేట నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నెహ్రూకు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉంది. జగ్గంపేట నియోజకవర్గం వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రంలో వివిధ అంశాలపై నెహ్రూ ఎంతో అవగాహన కలిగి ఉన్నారు. అందులోని ఉభయ గోదావరి జిల్లాల నుంచి సీనియర్ నాయకుడుగా నెహ్రూ కు మంచి పేరు ఉంది. గతంలో టిడిపిలో ఉన్నప్పుడు నెహ్రూకు మంత్రి పదవి అవకాశం లభించిన కొన్ని కారణాలవల్ల దక్కలేదు. అయితే ఈసారి సీనియర్ కోటాలో అమాత్య మంత్రి పదవి నెహ్రూకు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**-నెహ్రూతో అభివృద్ధి సాధ్యం**

నెహ్రూకు మంత్రి పదవి లభిస్తే మెట్ట ప్రాంతం మరింత సస్యశ్యామలమయ్యే పరిస్థితి నెలకొంటుంది. నెహ్రూ ఎప్పుడు ప్రజా సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పనిచేశారు. గెలిచిన ఓడిన నెహ్రూ ప్రజల్లోనే ఉంటూ ప్రజలకే సేవ చేసిన మనిషి. జగ్గంపేట నియోజకవర్గ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో 52,000 ఓట్ల పైసలు మెజారిటీ సాధించారంటే అది నెహ్రూ ఘనత అని. ఇప్పటికే నెహ్రూ



మంత్రి పదవి రేసులో ఉన్నారు. నెహ్రూ ముఖ్యమంత్రితో సైతం కొట్లాడి మరి నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. జగ్గంపేటలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి అంటే అది నెహ్రూ వల్లేనని ప్రజలు మాట్లాడుకుంటారు.

**-ప్రత్యేక మేనిఫెస్టోతో ప్రజలను ఆకర్షించిన నెహ్రూ**

నెహ్రూ ఎన్నికల సమయంలో ఉమ్మడిమేనిఫెస్టోతోపాటు నియోజక వర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో తయారు చేయించి ప్రజలను ఆకట్టుకోవడంలో ముందున్నారు. విద్య, వైద్యం, పరిశ్రమలు, నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులు పునరుద్ధరణ వంటి వాటిపై నెహ్రూ ప్రత్యేక హామీ ఇచ్చారు.

**-త్రాగు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి**

జ్యోతుల నెహ్రూ గతంలో మెట్ట ప్రాంతానికి చాగల నాడు ఎత్తిపోతల పథకం, తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్, పురుషోత్తపట్నం పేజ్ టు, మల్లవరం ఎత్తిపోతల పథకం వంటి సాగునీటి ప్రాజెక్టులపై జ్యోతుల నెహ్రూ ప్రత్యేక దృష్టి సారించి రైతులకు ఆపద్బాంధవుడిగా నిలిచారు. రైతుల సైతం నెహ్రూ ఏ అధికారం చేపట్టాలని ఎంతో కోరుకున్నారు.

## పాఠశాలలకు వేసవి సెలవులను ఒక రోజు పొడిగించిన ప్రభుత్వం

**అమరావతి/ ఏలూరు,మేజర్‌న్యూస్:** పాఠశాలలపునః ప్రారంభతేదీని ఈనెల 12వ తేదీ నుండి 13వ తేదీకి పొడిగించినట్లు ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసింది. ఉపాధ్యాయుల అభ్యర్థనమేరకు పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల13న రాష్ట్రంలోని పాఠశాలల్లో బడిగంట మోగనుంది. 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో ఆకార్యక్రమానికి హాజరయ్యేందుకు వెసులుబాటు కల్పించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరాయి.

## అంబేడ్కర్ విగ్రహాన్ని అవమాన పర్చిన దోషులను అరెస్ట్ చేయ్యాలి

**తణుకు,మేజర్ న్యూస్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా, కె గంగవరం మండలం ఎర్రపోతవరం లాకుల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపర్చిన దోషులను వెంటనే అరెస్ట్ చేయ్యాలని అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు తణుకుపట్టణం ఇరగవరం రోడ్డు పాతూరు అంబేద్కర్ సామాజిక భవనం ఆవరణలో ఆదివారం దళిత అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకుల సమావేశం దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి. గురుప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ముసుగులో అంబేద్కర్ విగ్రహాలను అవమాన పరుస్తుంటే దళిత సమాజం చూస్తూ ఊరుకోవడం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర నాయకులు పేరూరి. మురళీకుమార్,అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల.వేణుగోపాల్, డి.కె.వి.ప్రకాష్,సుకుమార్,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు నివాళులు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు కే.పి.డిటి స్కూలులో అశోకనగర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు సంస్మరణ కార్యక్రమం జరిగింది. వారికి నివాళులు అర్పించటం జరిగింది. సొసైట్ అధ్యక్షులు వి.యస్.ఆర్.ప్రసాద్, అశోక్ నగర్ వాసులు పాల్గొన్నారు. వివిధ రంగాలలో రామోజీరావు చేసిన సేవలను కొనియాడుతూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయులు అని అన్నారు.

## ఎన్‌టిఆర్,బాలయోగి విగ్రహాలకు పాలాభిషేకం

**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు నియోజకవర్గం కైకలూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు,లోక్ సభ మాజీ స్పీకర్ జి.యమ్.సి బాలయోగి విగ్రహాలకు ముసుగు తీసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కో- కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మీ,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు, పట్టణ అధ్యక్షులు యమ్.డి.జానీ,ఉస్మాన్,ముంగర మయూరి ,పెచ్చెట్టి శ్యామలరావు,నంగెద్ద పవన్ తదితరులు పాల్గొన్నారు.